# కథావేదిక

మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం


అది 2050వ సంవత్సరం. ప్రపంచ కాల, మాన పరిస్థితులలో, ఆచార వ్యవహారాలు, ఆహారపు అలవాట్లలో, పద్ధతులలో చాలా మార్పులు వచ్చేసిన కాలం. మనిషి కాలం తోటి, కాలం టెక్నాలజీ తోటి పరిగెడుతున్న రోజులు. ఆ పోటీలోనే పరిగెడుతూ ఇటు ఫోన్ కాల్స్‌తో, అటు కంప్యూటర్‌తో కుస్తీ పడుతూ, మధ్యలో వస్తున్న ఫ్యాక్స్‌లను చూస్తూ అష్టావధానం, శతావధానం చేస్తున్నాడు 'సుబ్రా'.




# హైటెక్ సేవ

-యల్లాప్రగడ సువర్చలాదేవి


సుబ్బారావు అనే పేరుకి సంక్షిప్త నామం. పెద్దలు పెట్టిన తాతముత్తాతల కాలం పేరు చిరాగ్గా ఉండటంతో అలా కుదించుకున్నాడన్న మాట ఈ మోడ్రన్ సుబ్బారావు. అసలు పేరే మార్చేసుకొనేవాడే కానీ అతని తాత పోతూ పోతూ తన వారసత్వ ఆస్తిని తను పెట్టిన తన తండ్రి పేరుగల ఈ మన వడికి ఇచ్చిపోవడం, అనవసరంగా పేరు మార్చుకొంటే ఆ ఆస్తి అంతా ఎక్కడ పోతుందో అని మనవాడు అలా కాంప్రమైజ్ అయ్యాడు.

సరే ఇంతకీ ప్రస్తుతం సంగతేంటంటే ఇంట్లో నుండే అన్నీ ఆఫీస్ వ్యవహారాలు, వ్యాపార లావాదేవీలు చూసే మన సుబ్రాకి ఆకలయ్యి ఏదైనా తినటానికి ఆర్డర్ చేద్దాం అనుకొని తన సెల్ నుండీ 'ఎనీటైం సర్వీసు'కి కాల్ చేశాడు. వాళ్లు వెంటనే ఓ నెంబర్‌ని సుబ్రా చెవినేశారు. రోజుకి 18 గంటలపాటు కంప్యూటర్‌తో పనిచేసే మన వాడికి కాసేపు ఈజీ చైర్‌లో రిలాక్స్ అవ్వాలి అని పించి పక్కనే ఉన్న స్పీకర్ ఫోన్ ద్వారా డయల్ చేశాడు. ఆటోమాటిక్ ఆన్సరింగ్ మెషీన్ నుండీ వచ్చిన స్వీట్ వాయిస్ చెప్పినట్లు తెలుగులో వినటానికి



## సంచలనం

సూపర్ డూపర్ హిట్ అయిన 'క్రిష్'ని మించే సినిమాలా 'ద్రోణ' రూపొందబోతోందనేది బాలీవుడ్ సమాచారం. ఇందులో అభిషేక్ బచ్చన్ హీరోగా నటిస్తున్నాడు. ఆమధ్య ప్రారంభమైన ఈ సినిమా పూర్తి స్థాయి షూటింగ్ ఇంకా జరగాల్సి వుంది. దాదాపు 55 కోట్ల బడ్జెట్‌తో నిర్మాణం కానున్న 'ద్రోణ'లో హీరోయిన్‌గా ప్రియాంకా చోప్రా నటిస్తోంది. అద్భుత శక్తులు గల ఓ పాత్రను అభిషేక్ పోషిస్తున్న 'ద్రోణ' ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాల్సిందే.




రెండు డయల్ చేశాడు. ఎంతైనా మన సుబ్రా తెలుగువాడే కదా. పైగా తెలుగు మాట్లాడి చాలా కాలం అయ్యింది. ప్రస్తుతం ఉన్న సమాజంలో అంటే ఈ 2050 కాలంలో ఏ ఇద్దరు తెలుగు వాళ్లైనా సరే తెలుగులో మాట్లాడుకొంటే ఏ ఆదిమవాసుల్ని చూసినట్లో చూస్తారు. పాపం మన సుబ్రాకి మాత్రం తెలుగు మీద ఈ మమకారం ఏంటనేగా మీ సందేహం. దానికి మన సుబ్రా తాతే కారణం. మనవడు తెలుగులో మాట్లాడటం, చదవడం, రాయడం నేర్చుకొంటేనే తన ఆస్తి అని కండిషన్. రాబోయే కాలంలో ఈ రోజు వస్తుందని ఊహించే తన ఆస్తికి మనవడి తెలుగుకి ముడిపెట్టాడు ఆ ముందు చూపు ఆసామి. ఇక ఇంకో విషయం ఎప్పుడైనా తెలుగు వంటకాలు తినాలని నోరూరితే ఈ ఫుడ్ సప్లై చేసే వారికి అచ్చ తెలుగులో చెప్తేనే కాస్త చక్కని వంటకాలు దొరుకుతాయని ఓ నమ్మకం.

సరే మన సుబ్రా జిహ చాపల్యం కొద్దీ ఆటోమాటిక్ ఆన్సరింగ్ మెషీన్ సూచనల ప్రకారం డయల్ చేస్తూ వెళ్తే చివరకి అది ఆపరేటర్‌నే సంప్రదించమని చావుకబురు చల్లగా చెప్పింది. ఇంతోటి దానికి ఇంత బిల్డప్పులెందుకో అని తిట్టుకొంటూ ఆపరేటర్‌కే డయల్ చేశాడు సుబ్రా.

"నమస్కారం.. మీకు నేను ఏ విధంగా సహాయపడగలను..'

"నాకు మంచి తెలుగు వంటకాలేమైనా పంపగలరా?"

"మీరు ముందుగా మీ ఇరవై ఐదు అంకెలు గల సామాజిక భద్రతా సంఖ్యని డయల్ చేయండి" ముందు బుర్రగోక్కున్న సుబ్రాకి అదే తన సోషల్ సెక్యూరిటీ నెంబర్ అని అర్థమయ్యి ఓపిగ్గా అంత పొడుగాటి నెంబర్‌ని డయల్ చేశాడు.

"ధన్యవాదములు.. మీ పేరు.. ఊరు.. జన్మదినం.." అంటూ ఓ ఐదు నిమిషాలు సుబ్రా వివరాలనే చదివాడు ఆపరేటర్.

"బాబూ నా ఆర్డర్ తీసుకొని నాకేమైనా పంపవయ్యా అంటే నా చరిత్ర అంతా ఎక్కడ నుండి చదువుతున్నావు.." అన్నాడు శోషొచ్చిన సుబ్రా నీరసంగా. "ముందు ఈ మీ వివరాలు సరి ఐనవో కావో చెప్పండి" అన్నాడు ప్రశాంతంగా ఆపరేటర్.

"అబ్బా..కరెక్టేనయ్యా.. అయినా నీకు ఈ వివరాలు..." అంటుండగానే-

"మేము ఆన్‌లైన్‌లో ఉన్నాం.. మీ వివరాలు, చరిత్ర అన్నీ మా దగ్గర ఉన్నాయి. చెప్పండి నేను మీకు ఎలా సహాయ పడగలను" మరింత వినయంగా అన్నాడు ఆపరేటర్.

"నాకేమైనా మాంచి తెలుగు వంటకాలు ఉంటే పంపండి."

"అంటే బ్రెడ్, బిస్కట్స్.."

"అబ్బా.. అవి కావు.. ఏదైనా తెలుగు వంటకాలు అంటే పులిహోర లాంటివి" నోట్లో నీళ్లూరుతూ చెప్పాడు సుబ్రా.

"మీ మెడికల్ రికార్డ్స్ ప్రకారం గత నెలలోనే మీరు పంటి నెప్పికి మందేసుకున్నారు. కాబట్టి మీకు పుల్లని పదార్థాలు పంపలేమని చెప్పడానికి విచారిస్తున్నాము."

"అదేంటి నా హెల్త్ డీటేల్స్ కూడా ఉన్నాయా మీ దగ్గర.." బయటకే అనేశాడు సుబ్రా.

"అవునండి.. మరేదైనా వంటకం గురించి అడగగలరు."

తను తెలుగు ఆప్షన్ తీసుకొన్నందుకు మరీ ఇలా వాయించాలా అని విసుక్కొంటూ "పోనీ గారెలు పంపండి"

"క్షమించాలి.. మీ రక్తంలో కొవ్వు శాతం ఎక్కువగా ఉన్నందున మీకు గారెలు పంపలేకపోతున్నాం..."

అతని మాటలకు అడ్డు తగులుతూ సుబ్రా "పోనీ ఏ పాయసమో, కజ్జికాయలో, అరిసెలో..." "క్షమించాలి.. మీ వంశంలో చక్కెర వ్యాధిగ్రస్తులు ఉన్నారు మరియు మీకు కూడా ఈ వ్యాధి ప్రారంభ దశలో ఉన్నందున...."

ఆ తర్వాత మాటలు వినకుండానే 'ఇదేంటి' అని కంగారుపడ్డ సుబ్రాకి చివ

రికది షుగర్ కంప్లైంట్ అని చెప్పడానికొచ్చిన తిప్పలు అని అర్థం అయ్యి తిక్క రేగింది.

"కనీసం ఏ ఆవకాయ అన్నమో, గోంగూర అన్నమైనా పంపుతారా?"

"క్షమించాలి.. మీకు రక్తపోటు కూడా ప్రారంభ దశలో ఉంది.. ఉప్పు తగిలే వంటకాలు మేము మీకు పంపలేమని తెలియజేయడానికి విచారిస్తున్నాం."

"సరే మీరే చెప్పండి ఏమి పంపుతారో" విసుగ్గా అన్నాడు సుబ్రా.

"పచ్చి కూరల ముక్కలు, సలాడ్స్, మొలకెత్తిన విత్తనాలు..." ఒక్కసారిగా నీరసం ఆవహించిందీ సుబ్రాకి. అయినా పట్టువదలని విక్రమార్కుడిలా ఆలోచించి 'పోనీ ఇడ్లీ, పూరి, ఉప్మా.. ఇలాంటి టిఫిన్‌లేమైనా దొరుకుతాయా?" ఆశగా అడిగాడు. అవతల గొంతులో కాస్త గాంభీర్యంతో "పూరీ, దోశె లాంటి నూనె పదార్థాలు మీరు తినకూడదు. ఎందుకంటే మీరు ఉండాల్సిన దానికన్నా ఏడు కిలోలు ఎక్కువ బరువున్నారు."

చివరికి అలసిపోయిన సుబ్రా "పోనీ ఆ ఇడ్లీనే పంపిస్తారా?" బేలగా అడిగాడు. ఏ కళనున్నాడో "ఓ గంటలో ఓ ప్లేటు పంపిస్తాను" అని చెప్పాడు.

"అదేంటి ఒక్క ప్లేటా? మరి మా ఆవిడకి?"

"క్షమించాలి.. మీ ఆరోగ్య దృష్ట్యా మీకు మాత్రమే పంపగలం.. మీ శ్రీమతి గారికి కావాలంటే ఆమే విడిగా ఫోన్ చేయాల్సి ఉంటుంది."

చిర్రెత్తుకొచ్చిన సుబ్రా "ఒకవేళ నాకని చెప్పి తెప్పించుకొని మా ఆవిడకి ఇస్తే మీరేం చేస్తారండీ" అదేదో సినిమాలో బ్రహ్మానందంలా దబాయించబోయాడు.

"మేము పంపిన పదార్థాలు మా ముందే మీరు తినాలి. అలా చూడాల్సిన బాధ్యత మాకుంది. లేకపోతే ఆలిండియా హెల్త్ అండ్ హ్యూమన్ కేర్ వాళ్లు మా సంస్థ లైసెన్స్ రద్దు చేస్తారండి" వినయంగా జవాబిచ్చాడు ఆపరేటర్.

"సరే నాకే రెండు ప్లేట్లు ఇడ్లీ పంపండి" కాంప్రమైజ్ అవుతూ అడిగాడు.

"క్షమించాలి.. మీ ఆరోగ్యం దృష్ట్యా మీరు రెండు ఇడ్లీల కన్నా ఎక్కువ తినకూడదు"

ఇక ఏం చెయ్యడానికి కుదరక సరే అని "నేను నా క్రెడిట్ కార్డ్‌తో బిల్ పే చేయవచ్చా?" అడిగాడు.

"క్షమించాలి.. మీ క్రెడిట్ కార్డులో ఇప్పటికే పరిమితికి మించి ఖర్చు చేసినట్టుగా, ఆలస్యంగా చెల్లించగల తేదీ కూడా రేపటితో దాటిపోతున్నందు వల్ల మీ క్రెడిట్ కార్డు తీసుకొనబడదు."

తన చిట్టా మొత్తం వారి ముందే ఉందని "సరే మీరు నా ఆర్డర్ పంపేలోగా ఏటీఎంలో డబ్బు డ్రా చేసుకొని వస్తాను"

"క్షమించాలి మీరు ఇప్పటికే ఈ రోజు తీసుకోగల డబ్బుని తీసేసుకొన్నారు... ఈ రోజు మీరిక డ్రా చేయలేరు" అనడంతో అదిరిపడ్డాడు.

"సరే క్యాష్ నేను ఎలాగోలా అరేంజ్ చేస్తాను కానీ, మీ దగ్గర ఏదైనా కొంతె మరో పదార్థాన్ని కాంప్లిమెంట్‌గా ఇస్తారట కదా!"

"అవును సార్ మీకు ఒక ప్లేట్ ఇడ్లీకి ఓ కప్పు టీ ఉచితంగా లభిస్తుంది"

"మరింకేం.. టీలో కాస్త పాలు ఎక్కువ వేసి చిక్కగా ఉండేలా చూడండి.. అన్నట్లు నాకు రెండు చెంచాల షుగర్ లేకపోతే టీ తాగినట్లు ఉండదు."

"క్షమించాలి.. మీకు చక్కెర వ్యాధి ప్రారంభ దశలో ఉంది. అలాగే మీరు ఈ రోజు మీ ఏరియాలోని హెల్త్ క్లబ్‌లో ఎక్సర్‌సైజులు చేయడానికి వెళ్లలేదని మా రికార్డ్స్ చెప్తున్నాయ్.. కాబట్టి మీకు పాలు తక్కువ వేసి, పంచదార లేకుండా ఉండే టీని మాత్రమే పంపగలమని తెలియజేస్తున్నాము" ఏదో రాజకీయ నాయకుడిలా హామీ ఇస్తోన్న ఆపరేటర్ మీద కోపం నషాళానికి అంటి తిట్ల దండకం మొదలెట్టాడు సుబ్రా.

అంతా శాంతంగా విన్న ఆపరేటర్ "మీరు గతంలోనూ ఇలా నోరు పారేసుకొన్నందుకు ఫైన్ కట్టారు. ఇంకా ఎక్కువ మాట్లాడితే ఫైన్ పెరుగుతుంది. ఇప్పటిదాకా మీ బిల్లుని ఫ్యాక్స్ చేశాం చూసుకోండి" అంటూ ఫోన్ డిస్‌కనెక్ట్ చేయడం, ఫ్యాక్స్ రావడం ఒకేసారి జరిగాయి. ఫ్యాక్స్‌లో వచ్చిన బిల్లు సుబ్రాకి కళ్లు బైర్లు కమ్మాయి. ఇడ్లీ 500, తిట్లకి ఫైన్ 2500, ఫోన్ కాల్ చార్జీలు 3000, అన్ని ట్యాక్స్‌లతో కలుపుకొని మొత్తం బిల్లు దాదాపు 8000 రూపాయలు.

కిందపడి గిలగిలా కొట్టుకుంటోన్న సుబ్రా మొహం మీద నీళ్లు పడటంతో ఒక్కసారి లేచి కూర్చున్నాడు. ఎదురుకుండా నీళ్ల చెంబుతో సుబ్రా శ్రీమతి. తన ఒంటి మీద చూసుకుంటే మామూలు లుంగీ, బనీను, చుట్టూ చూస్తే సాధారణమైన గది. చుట్టూ ఏ కంప్యూటర్లు, ఫ్యాక్స్ మెషీన్‌లు లేవు. అనుమానం వచ్చి గోడకున్న క్యాలెండర్ చూస్తే అది 2007వ సంవత్సరాన్ని చూపిస్తోంది. అంటే ఇప్పటిదాకా జరిగింది కలా!! ఇదంతా తను రాత్రి టీవీలో చూసిన ఓ ఇంగ్లీషు సినిమా ప్రభావమా! బుర్ర గోక్కుంటూ బ్రతుకు జీవుడా అంటూ స్నానానికి బయలుదేరాడు సుబ్రా... అదే మన సుబ్బారావు.

★

## వచ్చిపోయిన లైసెన్స్

బల్గేరియా రాజధాని సోఫియాలో 23 సంవత్సరాల క్రిస్టినా డ్రైవింగ్ టెస్టు పాసయింది. లైసెన్స్ దొరికితే పార్టీ ఇస్తానని తన 48 ఏళ్ల ఇన్‌స్ట్రక్టర్ ఇవాన్‌తో చెప్పిందిట. లైసెన్స్ దొరికిన ఆనందంలో అతన్ని బార్‌కు తీసుకెళ్లిందిట. ఆ తరువాత తాగి కారు నడపకూడదన్న నిబంధనని పార్టీ మత్తులో మరచి పోలీసులకు దొరికిపోయింది. లైసెన్స్ దొరికిన మూడుగంటల్లోనే అది కేన్సిల్ అయిపోయింది. అంతేకాదు, తాగి కారు డ్రైవింగ్ చేయడంలో ఆమెను ప్రోత్సహించాడన్న అభియోగంపై ఇవాన్ బిజినెస్ లైసెన్స్ కాన్సిల్ చేసారు.

## తగ్గని నేరాలు

ఇరాన్‌లో కెర్మాన్ రాష్ట్రంలో డ్రగ్స్ రవాణా చేస్తూ పట్టుబడిన ఐదురిని రోడ్డు కూడలిలో బహిరంగంగా ఉరి తీసారుట. ఈ సంవత్సరం ఇప్పటివరకూ ఉరి తీయబడ్డవాళ్లు 57 మంది. 2006లో 177మందికి ఇలాంటి శిక్షలే అమలు జరిపారు. ఇంతమందికి ఇలాంటి కఠినశిక్షలు పడుతున్నా నేరాలు తగ్గకపోవడం శోచనీయం.

## మొదటి కామిక్

న్యూయార్క్ వరల్డ్ పత్రికలో 1896లో ప్రచురింపబడిన 'ది ఎల్లోకిడ్' అన్నది ప్రపంచంలోని మొట్టమొదటి కామిక్ స్ట్రిప్. దానిని రిచర్డ్ పెల్టన్ చిత్రీకరించాడు.

-విమలారామం

